ప్రజాశక్తి
గురువారం 29 ఫిబ్రవరి 2024
5
కర్నూలు



హడావిడిగా 'పది' సిలబస్ పూర్తి

- విద్యార్థులకు కంటెంట్ బోధన కరువు
- విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరే కారణం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టెన్త్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్‌తో కూడిన బోధన చేయకుండా కేవలం ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం బోధన పూర్తి చేసి మమ అనిపించారు. అసలు విద్యార్థి పలానా సబ్జెక్టులో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఏకంగా ప్రీ ఫైనల్ పరీక్షలకు కూడా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సన్నద్ధమయ్యారు. ఈసారి మెరుగైన ఫలితాలు విద్యార్థులు సాధించడం కష్టతరమే.

కర్నూలు జిల్లాలో ఈ ఏడాది టెన్త్ పరీక్షలను దాదాపుగా 31070 మంది విద్యార్థులు రాయనున్నారు. ఈ విద్యార్థులకు ఇప్పటికే అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సిలబస్ పూర్తి చేసేసి ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థులకు కంటెంట్‌కు అనుగుణంగా కూడిన బోధన చేయకుండా కేవలం పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఇచ్చిన ఆదేశాలనుసారం వర్క్‌బుక్స్ లెసన్ ప్లాన్లు వంటి అంశాలను జోడించుకొని భోజనం పూర్తి చేశారు. సదరు ఉన్నతాధికారి ఇచ్చిన పారామీటర్ల పర్యవేక్షణలో భాగంగా టెన్త్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల బోధన పూర్తి చేశారు. గణితం సైన్స్ ఇంగ్లీషు వంటి సబ్జెక్టులలో పూర్తిస్థాయిలో విద్యార్థులు రాణిస్తున్నారా లేదా అని పరిశీలన చేయకుండా ఉపాధ్యాయులు కేవలం ఉన్నతాధికారుల పారామీటర్లకు అనుగుణంగా బోధన చేసి సిలబస్ ప్రక్రియ పూర్తి చేశారు. ఉపాధ్యాయులు కూడా సంబంధిత కంటెంట్‌తో బోధన చేసే అవకాశం లేకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది జరిగే టెన్త్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎంతమంది కంటెంట్‌తో కూడిన జవాబులను రాస్తారో అనేది వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. హడావిడిగా టెన్త్ సిలబస్‌ను పూర్తి చేసి విద్యార్థులకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. శాస్త్రీయతకు అనుగుణంగా బోధన చేసి ఉంటే విద్యార్థులు అన్ని అంశాలపై పట్టు సాధించే వారిని పలువురు విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చేయడాది అయినా ఇలాంటి బోధన చేయకుండా పూర్తిస్థాయిలో సబ్జెక్టు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేసేలా ప్రభుత్వం దృష్టి సారించాలని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పంపిణీకి నోచుకోని విజయ దీపిక

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఏడాది జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విజయ దీపిక పుస్తకాలను తయారుచేసి టెన్త్ విద్యార్థులకు అందజేస్తారు. ఈ పుస్తకాలను ముద్రించేందుకు అవసరమయ్యే నిధులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులను కేటాయించి ఉచితంగా అందజేసేందుకు చర్యలు చేపడతారు. ఈ విద్యా సంవత్సరం అలాంటి చర్యలు చేపట్టకుండా విద్యా దీపిక పుస్తకాలను ముద్రించకుండా విద్యాశాఖ అధికారులు చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది.

ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వలేదు

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్



టెన్త్ విద్యార్థులకు బోధన చేసేందుకు ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేకుండా పోయింది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఇచ్చిన ఆదేశాలనుసారం వర్క్ బుక్స్ లెసన్ ప్లాన్లు తయారు చేయడం వంటి వాటిపైనే ఎక్కువ సమయం ఉపాధ్యాయులు కేటాయించిన పరిస్థితి ఉంది. విద్యార్థులు సబ్జెక్టులో కంటెంట్ నేర్చుకున్నారా లేదా పరిశీలన చేసేందుకు కూడా సమయం లేకున్నటువంటి పరిస్థితి ఉంది.

పెండింగ్ నియోజకవర్గాలపై ఆశలు

- ఐదు స్థానాల్లో నెలకొన్న ఉత్కంఠ - టిడిపి సీటు కోసం ఆశావహుల ప్రయత్నాలు
- అభ్యర్థుల ఎంపికపై నేతల కసరత్తు

టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించడంతో పెండింగ్ నియోజకవర్గాల్లో ఆశావహుల నుంచి ఆశలు వ్యక్తమవుతున్నాయి. తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మిగిలిన ఐదు స్థానాల్లో ఉత్కంఠ నెలకొంది. సీటు కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి తొలిజాబితా ప్రకటనతో ఆశావహుల్లో ఉత్కంఠ మొదలైంది. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలుండగా అందులో తొలి జాబితాలో తొమ్మిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. అందులో సీనియర్లకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. నందికొట్కూరు, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గాల్లో అభ్యర్థుల విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా నందికొట్కూరు నియోజకవర్గంలో ఇప్పటికే టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ వెంకటస్వామి, గిత్త జయసూర్యలు ఎవరికి వారుగా టికెట్ల ప్రయత్నాలు, కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. ఈ మధ్యకాలంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మిడ్తూరులో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో జయసూర్యను ఇంచార్జిగా ప్రకటించారు. కానీ అది అధికార ప్రకటన కాకపోవడంతో నేతలు టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన టిడిపిలో చేరతారనే వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రాలయంలో ఇంచార్జిగా కొనసాగుతున్న తిక్కారెడ్డికే దాదాపు సీటు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కోట్ల కుటుంబం నుంచి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి డోన్ టికెట్‌ను కేటాయించడంతో ఆలూరు సీటును వైకుంఠం ఫ్యామిలీకి ఇచ్చేందుకు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అదే క్రమంలో వైసిపి మంత్రి గుమ్మనూరు జయరాం టిడిపిలో చేరనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయనకు సీటు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఆదోనిలో మీనాక్షి నాయుడుకు బదులు భాస్కర్ రెడ్డిని బరిలో దింపే అవకాశాలున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఎమ్మిగనూరులో మొదటి నుంచి పార్టీని కాపాడుకుంటూ వస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డికి టికెట్ దాదాపు ఖరారైనా బిసిల సెగ తగులుతోంది. అక్కడ వైసిపి బిసి సామాజిక తరగతికి చెందిన మాజీ ఎంపీ బుట్టా రేణుకకు కేటాయించడంతో ఆ స్థానాన్ని టిడిపి కూడా అదే సామాజిక తరగతికి చెందిన మాచాని సోమనాథ్‌కు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక బిజెపితో పొత్తు కుదిరితే మాత్రం పొత్తులో భాగంగా మురహరి రెడ్డికి ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆయా స్థానాల్లో సీటు కోసం ఆశావహులందరూ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. తమకే టికెట్ కేటాయించాలంటూ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికే రెండో జాబితాపై దృష్టి పెట్టిన టిడిపి ఆ జాబితాలో జిల్లా నుంచి ఎవరెవరికి టికెట్లు కేటాయిస్తారన్నది వేచి చూడాల్సిందే.



ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తయి ప్రింటింగ్ చేసిన డాక్యుమెంట్లను త్వరగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత డివిజనల్ అధికారులను కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలి కాన్ఫరెన్స్ ద్వారా అదేశించారు. బుధవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ఇళ్ల పట్టాలకు సంబంధించి 62 వేల వరకు రిజిస్ట్రేషన్ పూర్తయి, సిసిఎల్ఎ నుండి 45 వేలు డాక్యుమెంట్లు వచ్చాయని, అందులో కేవలం 8,357 డాక్యుమెంట్లు మాత్రమే పంపిణీ చేశారన్నారు. ఆదోని డివిజన్‌లోని ఆదోని రూరల్, మంత్రాలయం, ఎమ్మిగనూరు పత్తికొండ డివిజన్‌లోని చిప్పగిరి, కృష్ణగిరి కర్నూలు డివిజన్ లోని కర్నూల్ అర్బన్, వెల్దుర్తి మండలాలో ఇంకా పంపిణీ ఎందుకు మొదల కాలేదని సంబంధిత డివిజనల్ అధికారులను ప్రశ్నించారు. ఇకెవైసి ఆప్షన్ రాగానే పంపిణీ చేయాలనే ఆలోచనతో పంపిణీ చేయలేదని కలెక్టర్ దృష్టికి డివిజనల్ అధికారులు తీసుకొని రాగా ఇకెవైసి రాకున్నా కూడా ఇతర మండలాలో పంపిణీ చేస్తున్నట్లే పంపిణీ చేయాలని, ఇకెవైసి ఆప్షన్ రాగానే మరలా ఇంకొకసారి వెళ్లి ఇకెవైసి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల ఫార్మ్స్‌కు సంబంధించి వేగవంతంగా పరిష్కరించేలా చూడాలని, ఉదయం సమయంలో సర్వర్ స్లోగా ఉన్నందున సిబ్బందితో రాత్రి సమయంలో పని చేయించాలని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ప్రతి వారం నిర్వహించే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశపు మినిట్స్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఇళ్ల పట్టాల డాక్యుమెంటేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామన్నారు.

రైతు భరోసా-పిఎం కిసాన్
రూ.59.67 కోట్ల లబ్ధి

- వడ్డీ రాయితీ ద్వారా రైతులకు రూ.18.21 కోట్ల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,96,739 మంది రైతులకు రూ.59.67 కోట్లు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలకు వడ్డీ రాయితీ ద్వారా 76,851 మంది రైతులకు రూ.18.21 కోట్ల లబ్ధి చేకూరిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ ఐదవ ఏడాది మూడవ విడత, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలకు వడ్డీ రాయితీ ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు అధికారులు, రైతులు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులు లబ్ధి పొందిన రూ.59.67 కోట్లు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలకు వడ్డీ రాయితీ ద్వారా లబ్ధి పొందిన రూ.18.21 కోట్ల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి లక్ష్మీదేవి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, ఎల్‌డిఎం రామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య

తెరపైకి మరో కొత్త పేరు

- కర్నూలు ఎమ్మెల్యే రేసులో ఐఎఎస్ అధికారి
- కొనసాగుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రయత్నం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే సీటు విషయంలో అధిష్టానం రోజుకో ట్విస్ట్‌ను ముందుకు తెస్తోంది. ఎమ్మెల్యే సీటు విషయంలో అధిష్టానం తలమునుకలవుతున్న విషయం తెలిసిందే. కొంతకాలంగా వైసిపి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేయడం పట్ల సుదీర్ఘ ఆలోచనను అధిష్టానం చేస్తూ వస్తుంది. ఎమ్మెల్యే సీట్‌పై సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్ ఖాన్ మొదటినుంచి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు. ప్రత్యేకంగా కోవిడ్ లాంటి అనేక క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ వైద్య సహాయ సహకారాలు సేవలు అందించారు. తనకంటూ ఓ ప్రత్యేక క్యాడరును 20 మంది కార్పొరేటర్లలను గెలిపించుకొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ ముందుకు సాగారు. ఇక కర్నూలు ఎమ్మెల్యే టికెట్ తనకే అన్న ధీమాతో ఆయన ఉండగా అధిష్టానం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం ప్రకటిస్తూ ట్విస్ట్‌ని ఇచ్చింది. కర్నూలు నగరంలో ఆయనకు టికెట్ ఇస్తే అదే పార్టీలో మరో వర్గంగా ఉన్న ఎస్‌వి.మోహన్ రెడ్డి, మరి కొంతమంది పార్టీ నాయకులు సహకరించే పరిస్థితి లేదన్న ఆలోచనతో అధిష్టానం అతని పక్కన పెట్టినట్లు సమాచారం. పార్టీ అవసరాల రీత్యా ఆయనకు రాజ్యసభ సీటును కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వృత్తిరీత్యా వైద్యుడిగా పనిచేసే డాక్టర్ ఇలియాస్‌ను ఓ మంత్రి తెర వెనుక నుంచి పార్టీకి పరిచయం చేసినట్లు తెలుస్తోంది. ఇలియాస్ ప్రొఫైల్‌ను పరిశీలించిన అధిష్టానం ఆయన సీటును దాదాపు ఓకే చేసిందన్న అభిప్రాయం పార్టీ కేడర్ నుంచి గట్టిగా వ్యతిరేకించింది. ఈ విషయం బయటకు వచ్చిన రెండు రోజుల్లోనే పార్టీ అధిష్టానం మరో కొత్త ట్విస్టును ముందుకు తెచ్చింది. డాక్టర్ ఇలియాస్ బాషకు బదులుగా కర్నూలు నగరానికి చెందిన కీర్తిశేషులైన పేదల డాక్టర్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ ఇస్మాయిల్ అల్లుడు ఇంతియాజ్ అహ్మద్ ఐఎఎస్ పేరును పరిశీలించి ముందుకు తెచ్చింది. కర్నూలు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ఆయన పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన రాష్ట్ర ప్రభుత్వం లోని సెర్ఫ్, మైనార్టీ వెల్ఫేర్ సిఇఒగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేపో మాపో తన బాధ్యతలకు రాజీనామా చేసి అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్ ఖాన్ తన పోరాటాన్ని కొనసాగిస్తారా? లేక అధిష్టానం ఆదేశాలను పాటిస్తారా? మరేదైనా నిర్ణయం తీసుకుంటారా? ఈలోగా వైసిపి అధిష్టానం మరో ట్విస్ట్‌కు ఏమైనా తెరలేపుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.



ఇంతియాజ్ అహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న డి.గౌస్‌దేశాయి

మోసగించిన పార్టీలను ఓడించాలి: సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేసిన బిజెపిని దాన్ని సాధించి తీరుతామని నమ్మ బలికిన వైసిపి, టిడిపిలను రాజకీయంగా సమాధి కట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ ప్రజలకు సూచించారు. బుధవారం కర్నూలు మూడవ వార్డు బండి మెట్ట ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు పార్వతయ్య అధ్యక్షతన నిర్వహించారు. గౌస్ దేశాయ్, సిపిఎం సీనియర్ నాయకులు కె. రాజగోపాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర విభజన సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని, ఆంధ్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చి ప్రజను మోసగించిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు 100 రోజుల్లో తగ్గిస్తామని, నల్లధనాన్ని బయటకి తెస్తామని చెప్పారన్నారు. ప్రజలందరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజల పైన పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. అటువంటి బిజెపికి వంత పాడుతూ దానిప్రజా వ్యతిరేక బిల్లులకు, చట్టాలకు వైసిపి, టిడిపి పోటీపడి మరీ మద్దతు తెలియజేస్తున్నాయని అన్నారు. ఇటువంటి రాజకీయ అవకాశవాద పార్టీలైన వైసిపి, టిడిపి జనసేన కూటమిలను రాబోవు ఎన్నికలలో ప్రజలు రాజకీయంగా సమాధి కట్టాలన్నారు. సిపిఎం ఒకటవ జోన్ కార్యదర్శి ఎస్ఎండి షరీఫ్ మాట్లాడారు. శాఖ కార్యదర్శి షేక్షావలి ,బండి మెట్ట నాయకులు గౌస్ బాషా, అన్వర్, యూసుఫ్, మదార్, ఖాజా, గని ఖాన్, ఖలీల్ ఖాన్ ,మెహబూబ్, షాబుద్దీన్ ,శేఖర్ పాల్గొన్నారు.

ముడుమాలలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి- సి బెళగల్



సి బెళగల్ మండలం ముడుమాలలో ఎస్ఐ తిమ్మారెడ్డి తమ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఇందులో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై తగు నిఘా వేశారు. అలాగే ఏవైనా ఆయుధాలు, ఇతర మందు సామాగ్రి వంటి వాటిపై సోదాలు చేసి, ఎన్నికల వేళ ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఉన్నత విద్యాసంస్థల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



త్రిపుల్ఐటి డిఎంలో సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న సోమయాజులు

త్రిపుల్ ఐటిడిఎంలో: నగర శివారుల లోని జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న త్రిపుల్ ఐటిడిఎం విద్యాసంస్థలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యా సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని కోరారు.

రాయలసీమ విశ్వవిద్యాలయంలో : రాయలసీమ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించి సర్ సివి రామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. భౌతికశాస్త్ర విభాగం ఆధ్వరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన రాయలసీమ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని అప్పుడే పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఇటీవల విడుదలైన జాతీయ అర్హతపరీక్షలో భౌతికశాస్త్రంలో ఉత్తీర్ణత సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను అభినందించారు. శివశంకర్ యాదవ్, విజయపుష్పమణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ వర్సిటీలో : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని 'సంక్రమిత వ్యాధులు – నివారణ, నియంత్రణ చర్యల అవలోకనం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సిందియా హాజరై అపవర్ పాయింట్ ద్వారా సంక్రమిత వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి సంక్రమం, నియంత్రణపై విద్యార్థులకు అవగహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటిస్తే సంక్రమిత వ్యాధులు దరి చేరవన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జహనారా, డాక్టర్ ఎన్ఎండి అక్రమ్, డాక్టర్ నిర్మలా, డాక్టర్ నబియా సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్రలో సైన్స్ ఎక్స్‌పో : కర్నూలు అబ్బాసనగర్ లోని రవీంద్ర విద్యాసంస్థల్లో డాక్టర్ సివి.రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ దినోత్సవ వేడుకలు(సైన్స్‌ఎక్స్‌పో) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లాడుతూ మారిపోతున్న జీవన విధానంలో నేడు అనేక రకాల జబ్బులు ప్రభలిపోతున్నాయన్నారు. మానవాళిని భయభ్రాంతులకు గురిచేస్తున్న క్యాన్సర్ వ్యాధి అతివేగంగా ప్రభలుతూ ఉందన్నారు. ఈ వ్యాధులన్నీ రావడానికి ప్రధాన కారణం మానవ తప్పిదాలే. ఈ వ్యాధులను ముందే పసిగట్టి మానవ ప్రాణాలు రక్షించుకోవాలంటే సైన్స్‌ను ఎంతగానో ఉపయోగించుకోవాలన్నారు. నేటి విద్యార్థులు భావితరాలకు ఉపయోగపడే సైన్స్‌లోని అంశాలపై పరిశోధనలను చేస్తూ ఈ మానవాళిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. ఈ నమూనాలను తిలకించడానికి రవీంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ జివిఎం మోహన్ కుమార్ విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ ఛైర్మన్ జి.వంశీధర్ పాఠశాల సమన్వయకర్తలు , సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కలిగిన నమూనాలకు బహుమతి ప్రదానం చేశారు.

జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో

వెంకాయ పల్లి లోని జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నేషనల్ సైన్స్ డే 2024 నేపథ్యం "అభివృద్ధి చెందిన భారతదేశం కోసం దేశీయ సాంకేతికతలు" పైన అవగాహన కల్పించే విధంగా వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈరోజు హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్ ఆన్ కరెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ, వర్కింగ్ మోడల్స్ కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అన్ని విభాగాధిపతులు డాక్టర్ బి.సునీత , డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ జి. శశికుమార్ ,అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.



జి.పుల్లయ్య ఇంజనీరింగు కళాశాలలో



రాయలసీమ విశ్వవిద్యాలయంలో సైన్స్ దినోత్సవంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు



రవీంద్ర విద్యాసంస్థలలో సైన్స్ డేలో మాట్లాడుతున్న జి.పుల్లయ్య



నారాయణ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన డాక్టర్ శంకర్ శర్మ


ప్రజాశక్తి-కర్నూలు

పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో 2047 సంవత్సరానికి భారతదేశం అభివద్ధి చెందిన దేశాల్లో అగ్రగామి దేశంగా నిలువబోతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు మాధవనగర్ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటుచేసిన విద్య వైద్యానికి ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారతదేశం శరవేగంగా ముందుకు దూసుకువెళ్తుందని చెప్పారు. మనిషి జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఒక భాగం అయిందని వివరించారు. దీనికి ఆద్యుడు ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి.రామన్ జయంతిని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని వివరించారు. 1928లో సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను ఆవిష్కరించారని ఇందుకు 1930లో ఆయనకు తొలిసారిగా నోబెల్ బహుమతి లభించిందిదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ఎంతో అవసరమని చెప్పారు. ప్రస్తుతం నారాయణ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా పరిశోధనల వైపు దృష్టిసారించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ అల్తాఫ్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన దొడ్డిపాడు వైసిపి నాయకులు

పల్లె ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో చేరిన 30 కుటుంబాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అనుచరులు కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామం వైసిపి ముఖ్య నాయకులు సయ్యద్ హుస్సేన్, హుస్మన్ బాషాతో పాటు 30 కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో పల్లె ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారందరికి గౌరుచరిత కండువాలు మెడలో వేసి ఆహ్వానించి వారికి స్వాగతం పలికారు. పార్టీ లో చేరినవారు ఎస్. నజీర్ బాషా, జిలాన్ బాషా, నూర్ బాషా, పిసిలార్ బాషా, ఎస్. ఖాసిం, బందే నవాజ్, పి మిన్నల్ల,పి నబీ రసూల్,ఆటో శెక్షా, యస్ నబి రసుల్,దస్తగిరి, మిన్నల్ల, యస్ మసూం వలి చేరారు.

జిల్లాలో భారీగా వలసలు

- కరువు, ఉపాధిపై కలెక్టరేట్, సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి- దేవనకొండ

జిల్లాలో ఎన్నడూ లేనంతగా 5 లక్షలకు పైగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు వలసలు వెళ్లారని, ప్రభుత్వం, పాలకులు కరువు, ఉపాధి, వలసల పట్ల స్పందించడం లేదని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ విమర్శించారు. బుధవారం దేవనకొండలోని సిఎల్ఆర్సి భవన్‌లో సమావేశం నిర్వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. జిల్లాలో ఈఏడాది కరువు విలయతాండవం చేసిందని, ఎన్నడూ లేనంతగా అక్టోబర్, నవంబర్ మాసాల్లోనే వలసలు మొదలయ్యాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోకుండా గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నా ప్రేక్షక పాత్ర వహించిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు అధిక ఆదాయం కోసం వలస వెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఎంత వేతనం ఇస్తున్నారో పాలకులు ఒకసారి విచారించుకోవాలని తెలిపారు. పెరుగుతున్న ధరలు, అవసరాలు కుటుంబాలకు భారంగా మారుతున్నాయని చెప్పారు. ఉపాధి క కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టంలో చేసిన పనికి నెలల తరబడి బిల్లులు ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు. అదనపు పని దినాలు కల్పించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. తల్లిదండ్రులతో పాటు వందలాదిమంది విద్యార్థులు వలస వెళ్లారని, సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్న జ్ఞానం ప్రభుత్వానికి, పాలకులకు రాకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. కరువు, ఉపాధి, వలసల నివారణ కోసం మార్చి 5న ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు, 6న కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న, వెంకటరాముడు, సహాయ కార్యదర్శులు రామాంజనేయులు, బాలకృష్ణ, శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి, మహబూబ్, బాషా, గోపాల్, శ్రీనివాసులు, యూసుఫ్ బాష, నరసింహులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వసతులు పక్కాగా ఉండేటట్లు చూసుకోవాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలో ఉన్న కిడ్స్ స్కూల్, సాయి జూనియర్ కళాశాల, బార్ పేటలోని శారదా నికేతన్ స్కూల్, ఆర్‌టిఒ, మున్సిపల్ కార్యాలయ సమీపంలోని సచివాలయం తదితర ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ తదితర సదుపాయాలపై ఆరా తీశారు.

పిల్లలకు మెరుగైన జీవితాన్నందించాలి

- ఎమ్మెల్యే ఎర్రకోట - కులుమాలలో గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

తల్లిదండ్రులు పిల్లలకు మెరుగైన జీవితాన్ని అందించేందుకు కృషి చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కులుమాల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.22 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయా భవనాలను ఎంపిడిఒ సోనీ బాయి, పంచాయతీ రాజ్ డిఇ చంద్రశేఖర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వం ప్రజా పాలనను, సంక్షేమాన్ని గాలికి వదిలేసి జన్మభూమి కమిటీలు, దళారుల ద్వారా కమీషన్లతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం అన్నమాట ప్రకారం నవరత్నాల ద్వారా అన్ని ప్రజా సంక్షేమ పథకాలను ఎలాంటి భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యానికి వైసిపి ప్రభుత్వం కోట్లాది రూపాయలను కేటాయించి ఖర్చు చేస్తోందని చెప్పారు. తల్లిదండ్రులందరూ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని కోరారు. అనంతరం జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు వారికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు శంకర్, శ్రీనివాసరెడ్డి, కులుమాల శ్రీనివాసులు, రత్నం, దస్తగిరి, గోపాల్ రెడ్డి, వైసిపి యువ నాయకులు బందే నవాజ్, నాయకులు మన్సూర్, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ అమరేశ్వరప్ప, ఈశ్వర్, సర్పంచి బుడ్డన్న, ఎంపిటిసి సుధాకర్, కురువ గోవిందు, విఆర్‌ఒ గంగావతి, పంచాయతీ కార్యదర్శి రామదాసు పాల్గొన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పేదల సొంతింటి కల నేరవేర్చిన జగన్

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో ఇంటి రిజిస్ట్రేషన్ చేయించి పేదల సొంతింటి కల నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని 52 బసాపురం గ్రామానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు ఇచ్చినట్లు తెలిపారు. పేదల ఇంటిపై సర్వహక్కులు కల్పించి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను ఇవ్వడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

డ్రెయినేజీ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని 18వ వార్డులో రూ.17.50 లక్షలు, 17వ వార్డులో రూ.5.50 లక్షలతో మున్సిపల్ ఛైర్మన్ శాంత, కౌన్సిలర్లు చలపతి, చిన్న ఆధ్వర్యంలో డ్రెయినేజీ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజర్ రెడ్డి 'గడప గడపకు మన ప్రభుత్వం' సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 30 ఏళ్లుగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వార్డు కౌన్సిలర్ చిన్న, ముంబతి స్వామి ఉన్నారు.

టైలరింగ్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- టైలర్ల సంఘం నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రంలో రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్న టైలరింగ్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్ల సంఘం నాయకులు నరసింహ గౌడ్, కొండల ఖాసీం, ఖాసీం పటేల్ కోరారు. బుధవారం గోనెగండ్లలో టైలర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో టైలర్లందరూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫ్యాషన్ రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న నేటి సాంకేతిక ప్రపంచంలో టైలర్ రంగం ఆదరణ కోల్పోయి కుదేలవుతోందని తెలిపారు. టైలర్లు అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి టైలరింగ్ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి రాయితీ రుణాలను మంజూరు చేయాలని, వారికి ఉచిత విద్యుత్ కల్పించి ఆదుకోవాలని కోరారు. మజీద్, అబ్దుల్ ఖాదర్, కైరవాడి జనార్ధన్, బాబు, బతకన్న, దేవరాజు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టైలర్లు

సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీ

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడమే మొదటి బాధ్యత అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ సెక్టోరియల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంత్రాలయం, కౌతాళం మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు సేకరించాలని సూచించారు. గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సంఘటనలు జరిగాయా, కులాంతర వివాహం చేసుకున్న వారి వల్ల ఏమైనా ఘర్షణలు జరిగాయా, గత ఎన్నికల్లో ఘర్షణ వాతావరణం నెలకొని రీ పోలింగ్ జరిగిందా అనే విషయాలను సెక్టోరియల్ పోలీసు అధికారుల ద్వారా, గ్రామస్తులతో మమేకమై తెలుసుకొని నివేదిక ద్వారా జిల్లాస్థాయి అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో పోలీసు శాఖ నుంచి ఒకరిని కేటాయిస్తామని, సెక్టోరియల్ అధికారులకు మార్చి 1 నుంచి తప్పొప్పులపై నిర్ణయాధికారం ఇస్తామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచి సమాచార సేకరణ ఉండాలని చెప్పారు. దాని ఆధారంగా జరగనున్న ఎన్నికల్లో పోలీసు భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మంత్రాలయం సిఐ ఎరిషావలీ, ఎస్ఐలు గోపినాథ్, కృష్ణమూర్తి, నరేంద్రనాథ్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ శశిశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీ

బీవీ గెలుపుతోనే బీసీల అభివృద్ధి

-టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జీ-2 ఖాసీం వలీ తెలిపారు. బుధవారం నందవరం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ఏర్పడినప్పటి నుంచి నందవరం మండలం కంచు కోటగా ఉందని తెలిపారు. కంచుకోటగా మారడానికి బీవీ కుటుంబం బీసీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయంగా ఎదగడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నేడు ఎవరో వచ్చి బీసీ నినాదంతో టిడిపి టికెట్ అడగడం సిగ్గుచేటన్నారు. ఏనాడూ పార్టీ, కార్యకర్తల కోసం పని చేయని వ్యక్తికి టికెట్ అంటే కార్యకర్తలు ఓట్లు వేసే స్థితిలో లేరన్నారు. అన్ని సర్వేల్లో కూడా బీవీ.జయ నాగేశ్వర రెడ్డికే టికెట్ ఇవ్వాలని వచ్చిందని తెలిపారు. నేడు ఆ సర్వే ప్రకారమే 2వ విడతలో ఎమ్మిగనూరు టిడిపి అభ్యర్థిగా ప్రకటన వస్తుందని, బీవీని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత బీసీలందరిపై ఉందని చెప్పారు. ఐ టిడిపి నాయకులు వీరేష్, షరీఫ్, కనకవీడు రాజు, బంగారి, సోమన్న, నాగరాజు, రంగన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తిక్కారెడ్డికి టికెట్ ఇవ్వకుంటే

మూకుమ్మడి రాజీనామాలు

- టిడిపి మండల నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డికి టికెట్ కేటాయించకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని టిడిపి మండల నాయకులు అధినాయకత్వాన్ని హెచ్చరించారు. బుధవారం టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేశప్ప స్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకున్న నాయకులు తిక్కారెడ్డి అని తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు. వైసిపి పాలనలో టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురి చేసినా, రక్షణ కల్పించి వారికి అండగా ఉన్నారని తెలిపారు. గత పదేళ్లుగా నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో నెల రోజుల పాటు దీక్షలు చేపట్టి పార్టీకి అండగా ఉంటూ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారన్నారు. అలాంటి నాయకునికి టికెట్‌ను మొదట జాబితా ఇవ్వాలని తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు రెండో జాబితాలో తిక్కారెడ్డికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు పూజారి వ్యాసరాజాచార్, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు ఎల్లారెడ్డి, చావిడి వెంకటేష్, అశోక్ రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, హనుమంతు, అబ్దుల్, నాయకులు పవన్, తిక్కస్వామి గౌడ్, వట్టేప్ప గారి నరసింహ, వనికె నాగరాజు, హండే హనుమంతు, బావిగడ్డ రాఘన్న పాల్గొన్నారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న నాయకులు

కౌతాళంలో తెలుగు రైతు రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి మంత్రాలయం టికెట్ తిక్కారెడ్డికి ఇవ్వాలని, ఇతరులకు ఇస్తే పని చేయబోమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల కోసం తిక్కారెడ్డి పనిచేశారని చెప్పారు. అలాంటి నాయకునికి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తిక్కా రెడ్డికి టికెట్ వస్తుందని, పార్టీలో ఎవరూ భయపడరాదని పేర్కొన్నారు. కాశీ విశ్వనాథ్, రాజానందు, సిద్ధు, రహిమాన్, రాజబాబు, బుడదొడ్డి కురుగోడు, రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, దొడ్డనగౌడ్, బసవరాజు, మౌలా పాల్గొన్నారు.



కౌతాళంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎస్ఐ రిజ్వాన్

కొత్త ఒరవడిని సృష్టించాలి

- ఎస్ఐ రిజ్వాన్

ప్రజాశక్తి - చిప్పగిరి

పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నూతన ప్రయోగాలతో కొత్త ఒరవడిని సృష్టించాలని ఎస్ఐ రిజ్వాన్ తెలిపారు. బుధవారం మండలంలోని నేమకల్ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన శాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించి వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, సోమలింగప్ప, రాము, ఎంఇఒలు సావిత్రమ్మ, బాలనాయుడు, ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు భీమలింగప్ప పాల్గొన్నారు.

క్రీడా పోటీ వేదిక పరిశీలన

ప్రజాశక్తి - ఆదోని

రాయలసీమ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మార్చి 16 నుంచి 21 వరకు క్రీడా పోటీలు జరిగే ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికను బుధవారం ప్రొఫెసర్ ఎన్‌టికె.నాయక్, శివ కిషోర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కల్యాణ్, డాక్టర్ మూర్తి, విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్లు పరిశీలించారు. పోటీలు జరగబోయే వేదిక వద్ద ఏర్పాట్లను తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోటీలకు హాజరయ్యే వారు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మురళీ మోహన్, ఎర్రిస్వామి, కంబి రెడ్డి, యుగంధర్ రెడ్డి, డాక్టర్ హనుమంతప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న నిర్వాహకులు

సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలి

- ఎఫ్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప

ప్రజాశక్తి- దేవనకొండ

విద్యార్థులు సైన్స్ పట్ల పెంచుకోవాలని ఎఫ్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. బుధవారం దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు ప్లానెట్ సెల్, ఫొటోస్ ఇంతసిస్, చంద్రయాన్, ఫామ్ హౌస్, సోలార్ హౌస్, ఫైర్ అలారం, లంగ్స్, ఉమాసిస్ కిడ్నీ, నేచురల్ కంపాస్, మాగ్నెటిక్ పవర్, తదితర అంశాలను తీసుకొని ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉచ్చీరప్ప, రఘునాథ్ మాట్లాడారు. సివి రామన్ ఎఫెక్ట్ పరిశోధన వల్ల ఆయన నోబెల్ బహుమతిని అందుకున్నారని, ఆయన చిన్నతనం నుంచే సైన్స్ పట్ల చాలా ఆసక్తి ఉండేదని తెలిపారు. వాటి పట్ల మక్కువ చూపే వారని, అదే ఆయన ఉన్నత స్థితికి చేర్చిందని చెప్పారు. సివి.రామన్‌ను ఆదర్శంగా తీసుకొని సైన్స్ పట్ల ఆసక్తితో విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలంలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ కె.చందీరన్, బసవరాజ్, పద్మజ నాన్సీ, హరీష్ కుమార్, రింకుశర్మ, అరవింద్ భట్, జగన్నాథ్, శిరీష్, శ్రీనివాసరావు, వెంకటేష్, మీనాచంద్రన్, సోనమ్ కుమారి, శశికిరణ్, నరేష్, శ్రీలక్ష్మి, రవీందర్, సునీత పాల్గొన్నారు. **కౌతాళం** పట్టణంలోని ప్రతిభ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సివి.రామన్ చిత్రపటానికి ప్రతిభ హైస్కూల్ సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిజిక్స్, బయాలజీ ఉపాధ్యాయులు సురేష్, రాజు మాట్లాడారు. అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన (సైన్స్) పోటీ ప్రపంచంలో ఎలా ముందుకు సాగాలన్న అంశంపై, శాస్త్ర పరిశోధనలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న వాతావరణ కాలుష్యం గురించి భవిష్యత్తులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశంపై విద్యార్థులు వివరించారు. విటమిన్ లోపం వల్ల ఆరోగ్యం ఎలా పాడవుతుందో 8వ తరగతి విద్యార్థులు గేయ రూపంలో చక్కగా ఆలపించారు. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలను పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా, ఉపాధ్యాయులు చూసి, విద్యార్థుల ద్వారా వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, జయలక్ష్మి, భీమేష్, విరుపాక్షి, శిరీష, ముంతాజ్ పాల్గొన్నారు. **ఆదోని**లోని నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు విజయ కుమార్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. నేషనల్ విద్యా సంస్థల అధినేత జి.గోపాల్ రెడ్డి మాట్లాడారు. అనంతరం సైన్స్ హెచ్‌ఒడి కిషోర్ ఆధ్వర్యంలో సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు సత్యశ్రీ, సైన్స్ అధ్యాపకులు సత్యవతి, ప్రియదర్శిని, రమా, ఉషా, రాధా, శైలశ్రీ పాల్గొన్నారు. అలాగే భాష్యం పాఠశాలలో సిఒ అనిల్ కుమార్, ప్రిన్సిపల్ సదాశివ ఆధ్వర్యంలో సైన్స్‌డే నిర్వహించారు. ముఖ్య అతిథి ఆదిమూర్తి సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శనలను పరిశీలించారు. వైస్ ప్రిన్సిపల్ అంజి, సైన్స్ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, నాగరాజ్, హర్షియా, తేజ, పరశురామ్, లావణ్య పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా సివి.రామన్ చిత్రపటానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, సైన్స్ ఉపాధ్యాయులు విజయకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు తాజుద్దీన్, సలీం, జనార్దన్, ప్రమీలా బాయి, మురళీ, రామచంద్రరావు, ఖాదర్ బాషా పాల్గొన్నారు.



కౌతాళంలో...



దేవనకొండలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు



ఎమ్మిగనూరులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉపాధ్యాయులు



ఆదోనిలో మాట్లాడుతున్న గోపాల్ రెడ్డి



గోనెగండ్లలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

బీవీ వెంటే ఎమ్మిగనూరు మైనారిటీలు

- టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు హుస్సేన్ సాబ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి వెంటే ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనార్టీలు ఉంటారని టిడిపి మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు హుస్సేన్ సాబ్, ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో జరిగిన మైనార్టీల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని 34 వార్డుల్లో, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల గ్రామాల్లో ఎవరిని అడిగినా ఎమ్మిగనూరు అంటే బీవీ అని, బీవీ అంటే టిడిపి అని ప్రజలు భావిస్తారని తెలిపారు. గత 40 ఏళ్ల క్రితం మాజీ మంత్రి, కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయునిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. బీవీ.జయనాగేశ్వర రెడ్డి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, కష్టసుఖాలు తెలుసుకుంటూ 'నేనున్నాను' అంటూ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఓడినా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలతో పాటు టిడిపి నాయకుల సమస్యలు తెలుసుకుంటూ అన్ని విధాలుగా అండగా ఉన్నారని చెప్పారు. నియోజక వర్గంలో మైనారిటీలందరూ బీవీ వెంటే ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీవీని గెలిపించుకొని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తామని తెలిపారు. మైనారిటీ నాయకులు హాజీ బడేసాబ్, సలీం, నవాజ్, గౌస్, ఇర్ఫాన్, అబ్దుల్లా, మాబు, ఆటో సుభాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్ సాబ్


గిరిజనులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

- కెవిపిఎస్, ఆవాజ్ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

గిరిజనులను చితకబాది అవమానించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మునిస్వామి, తిక్కప్ప, ఆవాజ్ కమిటీ పట్టణ జాయింట్ సెక్రటరీ అజీమ్ ఖాన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అసోసియేషన్ పట్టణ కార్యదర్శి రవి, ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస్ భవన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్, ఆవాజ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులు బావిలోని మంచినీళ్లు తాగారని చేతులు కట్టేసి తల్లిదండ్రుల ముందే చితకబాదడం దారుణమన్నారు. రాజ్యాంగంలోని కుల, మతం, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఎన్నో చట్టాలు రూపొందించినట్లు తెలిపారు. చట్టాలను సమర్థవంతంగా అమలు చేయకుండా, పాలకులు, ప్రభుత్వాలు యంత్రాంగం నీరుగారుస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
గురువారం 29 ఫిబ్రవరి 2024
5
నంద్యాల





లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్, జెసి తదితరులు

పెండింగ్ నియోజకవర్గాలపై ఆశలు

- ఐదు స్థానాల్లో నెలకొన్న ఉత్కంఠ - టిడిపి సీటు కోసం ఆశావహుల ప్రయత్నాలు
- అభ్యర్థుల ఎంపికపై నేతల కసరత్తు

టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించడంతో పెండింగ్ నియోజకవర్గాల్లో ఆశావహుల నుంచి ఆశలు వ్యక్తమవుతున్నాయి. తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మిగిలిన ఐదు స్థానాల్లో ఉత్కంఠ నెలకొంది. సీటు కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి తొలిజాబితా ప్రకటనతో ఆశావహుల్లో ఉత్కంట మొదలైంది. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలుండగా అందులో తొలి జాబితాలో తొమ్మిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. అందులో సీనియర్లకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. నందికొట్కూరు, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గాల్లో అభ్యర్థుల విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా నందికొట్కూరు నియోజకవర్గంలో ఇప్పటికే టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ వెంకటస్వామి, గిత్త జయసూర్యలు ఎవరికి వారుగా టికెట్ల ప్రయత్నాలు, కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. ఈ మధ్యకాలంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మిడ్తూరులో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో జయసూర్యను ఇంచార్జిగా ప్రకటించారు. కానీ అది అధికార ప్రకటన కాకపోవడంతో నేతలు టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన టిడిపిలో చేరతారనే వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రాలయంలో ఇంచార్జిగా కొనసాగుతున్న తిక్కారెడ్డికే దాదాపు సీటు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కోట్ల కుటుంబం నుంచి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి డోన్ టికెట్‌ను కేటాయించడంతో ఆలూరు సీటును వైకుంఠం ఫ్యామిలీకి ఇచ్చేందుకు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అదే క్రమంలో వైసిపి మంత్రి గుమ్మనూరు జయరాం టిడిపిలో చేరనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయనకు సీటు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఆదోనిలో మీనాక్షి నాయుడుకు బదులు భాస్కర్ రెడ్డిని బరిలో దింపే అవకాశాలున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఎమ్మిగనూరులో మొదటి నుంచి పార్టీని కాపాడుకుంటూ వస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డికి టికెట్ దాదాపు ఖరారైనా బిసిల సెగ తగులులోంది. అక్కడ వైసిపి బిసి సామాజిక తరగతికి చెందిన మాజీ ఎంపీ బుట్టా రేణుకకు కేటాయించడంతో ఆ స్థానాన్ని టిడిపి కూడా అదే సామాజిక తరగతికి చెందిన మాచాని సోమనాథ్‌కు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక బిజెపితో పొత్తు కుదిరితే



మాత్రం పొత్తులో భాగంగా మురహరి రెడ్డికి ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆయా స్థానాల్లో సీటు కోసం ఆశావహులందరూ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. తమకే టికెట్ కేటాయించాలంటూ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికే రెండో జాబితాపై దృష్టి పెట్టిన టిడిపి ఆ జాబితాలో జిల్లా నుంచి ఎవరెవరికి టికెట్లు కేటాయిస్తారన్నది వేచి చూడాల్సిందే.

రైతన్న సంక్షేమానికి పెద్దపీట

- 2,34,51 మందికి వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం సిసాన్ లబ్ధి
- వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అన్ని రకాల స్కీములు అందు బాటులోకి తీసుకువస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 1426 కోట్ల రూపాయల ఆర్థిక లబ్ధి రైతులకు చేకూర్చిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సిఎం క్యాంపు కార్యాలయం నుండి వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా ఆర్థిక సహాయంతో పాటు వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీని సిఎం జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని రైతన్నల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వంగాల భరత్ కుమార్ రెడ్డి, జెసి టి. రాహూల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ రైతులకు కరెంటు కోతలు ఏర్పడకుండా పగటిపూటనే ఉచితంగా 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయిస్తున్నారన్నారు. రైతులకు విపత్తులు వచ్చి ఏ సీజన్లో నష్టపోయిన పంటకు అదే సీజన్లో నష్టపరిహారం మొత్తాన్ని అందజేసే ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని అన్నారు. జెసి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద జిల్లాలో అర్హులైన 2,34,151 మంది రైతులకు రూ.47.06 కోట్ల లబ్ధి వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ కార్యక్రమం లో భాగంగా రబీ 2021-22, ఖరీఫ్ 2022లో రుణాలు పొంది సకాలంలో చెల్లించిన అర్హులైన 25,029 మంది రైతన్నలకు రూ. 11.08 కోట్లు జమ చేశామన్నారు. నియోజక వర్గాల వారిగా ఆళ్లగడ్డలో 48,990 మంది రైతులకు రూ.20.36 కోట్లు, బనగానపల్లె 49,145 మందికి రూ.15.03 కోట్లు, డోన్ 37,337 మందికి రూ.8.28 కోట్లు, నందికొట్కూరు 42,300 మందికి రూ.12.37 కోట్లు, నంద్యాల 16,121 మందికి రూ.6.02 కోట్లు, పాణ్యం 15,649 మందికి రూ.5.04 కోట్లు, శ్రీశైలం 29,053 మందికి రూ.8.52 కోట్లు మొత్తం 2,34,151 మంది రైతులకు రూ.47.06 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడారు. అనంతరం రైతులకు రైతు భరోసా, వైఎస్ఆర్ సున్న వడ్డీ పంట రుణాల చెక్కును అందజేశారు.

సత్యం రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- సిఐటియు నాయకులు డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పగిడ్యాల గ్రామంలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకుల మధ్య చిచ్చు పెట్టి, నాగమ్మపై దాడి చేయించిన సత్యం రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం, ఎ.నాగరాజులు డిమాండ్ చేశారు. నాగమ్మపై దాడి చేసి గాయాలపాలు చేసిన పుష్పావతి, రాణమ్మ, ప్రభావతిలపై కూడా కేసు నమోదు చేసి వారిని వెంటనే పనిలో నుండి తొలగించాలన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. నాగమ్మపై దాడిని తీవ్రంగా ఖండించారు. తక్షణమే పోలీసు యంత్రాంగం సత్యంరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. నాగమ్మ బ్యాంకు నుండి డ్రా చేసిన 90 వేల రూపాయలు తీసుకున్న వారి నుండి తిరిగి వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఆధిపత్యం కోసం పేద కుటుంబాలను, చిన్న కార్మికులను బలి చేయవద్దని వారు కోరారు.




మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

పునాదులకే పరిమితం

- ముందుకు సాగని సచివాలయం, ఆర్‌బికె భవన నిర్మాణ పనులు
- చాపిరేవులలో రెండేళ్లు పూర్తవుతున్నా పూర్తి కాని వైనం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



సచివాలయ భవన నిర్మాణం ఆగిపోయి తుప్పు పట్టి వంగిపోయిన ఇనుప ఊచలు



చాపిరేవుల ఊరి మధ్యలో ఆగిన ఆర్‌బికె భవన నిర్మాణం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో ఏళ్ళు గడుస్తున్నా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, బల్క్ మిల్క్ తదితర నూతన భవనాల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామంలో నూతన సచివాలయ భవనాలు, రైతు క్షేమం కోసం ఆర్‌బికెలు, ప్రజలకు ఆరోగ్య సేవలు నిత్యం అందుబాటులో ఉండాలని విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్ర భవనాలు, పాల కేంద్ర భవనాలు(బల్క్ మిల్క్) నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. వీటి కోసం ఒక్కొక్క గ్రామానికి లక్షలాది రూపాయలు నిధులు కూడా కేటాయించింది. అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది.

నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో రెండేళ్ల క్రితం సచివాలయం, రైతు భరోసా కేంద్రం, బల్క్‌మిల్క్ భవనాల నిర్మాణాలను మొదలు పెట్టారు. ఆయా భవనాల నిర్మాణాలకు మొక్కుబడిగా బేస్‌మట్టం వేసి వదిలేశారు. ఊరి మధ్యలో ఆర్‌బికె, ఊరి బయట సచివాలయ భవన నిర్మాణాలు దిష్టిబొమ్మల్లా దర్శన మిస్తున్నాయి. నిర్మాణ పనులు మొదలు పెట్టి రెండేళ్లు పూర్తి కావస్తున్నా పురోగతి మాత్రం శూన్యం. పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. బేస్‌మట్టం పైన ఉన్న ఇనుప చువ్వలు వంగిపోయి తుప్పు పట్టాయి. వాటి చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకుపోయి భవన నిర్మాణాల ఆనవాళ్లే కనిపించకుండా పోయాయి. సచివాలయ భవనం నిర్మాణ పనులు చెయ్యడానికి మొదట ఓ నాయకుడు ముందుకు వచ్చి మొదలు పెట్టాడు గాని పూర్తి చెయ్యలేదు. అలాగే ఆర్‌బికె భవన నిర్మాణం చెయ్యడానికి చంద్ర శేఖర్ రెడ్డి అనే వ్యక్తికి అధికారులు అప్పగించారు. కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి బేస్‌మట్టం లెవెల్‌లోనే వదిలేసి వెళ్లి పోయాడు. కాంట్రాక్టు నిబంధనల ప్రకారం ఒక పనిని కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి ఏదైనా అనివార్య కారణాల వల్ల ఆ పని చెయ్యలేకపోతే సబ్ కాంట్రాక్ట్‌కైనా ఇచ్చి పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలి. కానీ అలా చెయ్యకుండా కాలయాపన చేసి నిబంధనలకు తూట్లు పొడిచిన సదరు వ్యక్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు పలు విమర్శలు చేస్తున్నారు. మండలంలోని మిగతా గ్రామాల్లో నూతన సచివాలయ, ఆర్‌బికెల భవన ప్రారంభోత్సవాలకు వెళ్లే అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు చాపిరేవుల గ్రామంలోని నిలిచిన సచివాలయం, ఆర్‌బికె పనులు కనిపించడం లేదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పదవులకు ముందు.. పనులకు వెనక..

నంద్యాల మండలంలో కొత్తపల్లి, బిళ్లలాపురం, పెద్ద కొట్టాల, అయ్యలూరు-1, చాబోలు, కానాల-2, మిట్నాల, పులిమద్ది, రాయమాల్పురం గ్రామాల్లో మాత్రమే సచివాలయాల భవనాలు సంపూర్ణమై కార్యకలాపాలు జరుగుతున్నాయి. మండలంలో గతంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పదవిలో కొనసాగిన వారు ఒకరు, ప్రస్తుత చైర్మన్ మరొకరు, జడ్పిటిసి పదవిలో కొనసాగుతున్న ఒకరు ఉన్నారు. ఈ ముగ్గురు నాయకులు ఉన్నా చాపిరేవుల గ్రామంలో ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయల భవనాల నిర్మాణాలు పూర్తి కాకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సచివాలయం, ఆర్‌బికె భవనాలు లేని గ్రామంగా చాపిరేవుల



ప్రతి గ్రామంలో నూతన సచివాలయ, అర్‌బికె భవనాలు నిర్మించారు. కానీ చాపిరేవుల గ్రామంలో మాత్రం ఏళ్ల తరబడి బేస్‌మట్టానికే పరిమితమై ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు సచివాలయ, ఆర్‌బికె భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే చొరవ చూపి గ్రామంలో భవన నిర్మాణాలు పూర్తి చేయిస్తారని ప్రజలు ఎదురు చూశారు. కానీ అలా జరగలేదు. మా గ్రామం అధికార పార్టీ ప్రజాప్రతినిధుల వివక్షకు గురై మండలంలోని సచివాలయం, ఆర్‌బికె భవనాలు లేని గ్రామంగా మిగిలిపోయింది.

ఎల్లయ్య, చాపిరేవుల గ్రామ వాసి.

బిల్లుల చెల్లింపులు
ఆలస్యం అవుతున్నందుకే పనులు నిలిచిపోయాయి



చేసిన పనులకు బిల్లులు సమయను కూలంగా రాకపోవడంతో సచివాలయం, ఆర్‌బికె భవనాల నిర్మాణాలు చాపిరేవుల గ్రామంలో నిలిచిపోయాయి. పనులు తిరిగి ప్రారంభించాలని అనేక సార్లు సదరు వ్యక్తులను కోరినా వారు ముందుకు రావడం లేదు. కొన్ని లక్షల రూపాయలు తెచ్చి పెట్టుబడి పెట్టి నిర్మిస్తే బిల్లులు వస్తాయో రావో తెలియని పరిస్థితి ఉందని, అమౌంట్ రాకపోతే వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు అంటున్నారు.

శివశంకర్, పంచాయతీరాజ్ ఎఇ.



రక్తదాత గఫార్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఎంఎస్ అన్సర్ బాషా

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - చాగలమర్రి

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మాజీ సర్పంచ్, టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాషా కోరారు. బుధవారం చాగలమర్రిలోని వాసవి డిగ్రీ కళాశాలలో మనం బ్లడ్ డోనర్స్ సేవా సంస్థ నిర్వాహకులు రఫి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ అన్సర్‌బాషా ప్రారంభించి మాట్లాడారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక చాలామంది చనిపోతున్నారని, అటువంటి వారికి ఈ రక్తదాన శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రక్తదాన సేవా కార్యక్రమాలు చేస్తున్నవారు అభినందనీయులని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమిమాబు షరీఫ్, హనీఫ్, మౌలాలి, ముల్లా షాబులు, మద్దూరుమా బులాల్, గఫార్, జట్టి నాగరాజు, ఆకుల ఇర్షాద్, రియాజ్, ముల్లా అజిముద్దీన్ ముల్ల అబ్దుల్లా, గుత్తి నర్సింహులు, సల్లా నాగరాజు, బషీర్, షాబుల్, మాబులాల్, కెఆర్‌కె రవి, రాజేష్, టైలర్ ఖాదర్, జెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'బాల అకాడమీ'లో సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే పురస్కరించుకుని బుధవారం సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు. మొదటగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సివి రామన్ చేసిన పరిశోధనలు గురించి విద్యార్థులకు వారు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాధవిలత

సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించాలి

- కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు డిమాండ్
- కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్థ వంతంగా నిర్వహించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సంక్షేమ బోర్డు నిధులు రూ. 2 వేల కోట్లు సంక్షేమ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం జమ చెయ్యాలని ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వి. బాల వెంకట్, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంపైన ఉన్న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో, సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించడంలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కార్మికుల సెస్సు ద్వారా బోర్డులో ఉన్న రూ. 2000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు దారి మళ్లించి కార్మికులు సంక్షేమానికి తూట్లు పొడిచిందన్నారు. మరో వైపు కరోనా కాలం నుంచి నేటి వరకు భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించి ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. జీఓ 12, 14ను విడుదల చేసి పని లేకుండా చేసిందన్నారు. 30 లక్షల మంది కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. తమిళనాడు, కేరళ ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఎపిలో అమలు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించి, ఉపాధికి నష్టం చేసే మెమో 12, 14లను రద్దు చేయాలని, రూ. 2 వేలు కోట్లు బోర్డుకు జమ చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మహబూబ్ బాషా, అంజి, వెంకటేశ్వర్లు, వరమయ్య, బిల్డింగ్ కార్మికులు, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



విద్యార్థులను అభినందిస్తున్న భారతి గ్రూప్ అఫ్ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావు

విద్యార్థులు సైంటిస్టులుగా ఎదగాలి

- భారతి గ్రూప్ అఫ్ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

ప్రతి విద్యార్థి ఒక మంచి సైంటిస్ట్‌గా గొప్ప స్థాయికి చేరుకోవాలని భారతి గ్రూప్ అఫ్ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావు ఆకాంక్షించారు. నంద్యాలలో నూతనంగా ప్రారంభించిన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ పట్ల అవగాహనను, సైన్స్‌కి సంబంధించిన ప్రాజెక్ట్స్ పిల్లలతో చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాయలసీమ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజీ సెక్రెటరియన్, భారతి గ్రూప్ అఫ్ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావు, భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ పిల్లలందరి భవిషత్తుకు ఏ కష్టం వచ్చినా తామున్నామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

కెసి కెనాల్‌కు సాగునీరు విడుదల

- ఎమ్మెల్యే ఆర్థర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు


ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలంలో రబీ సీజన్‌లో కెసి కెనాల్ కింద సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో రైతుల అభ్యర్థన మేరకు నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ జిల్లా నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కెసి కెనాల్‌కు బుధవారం సాగు నీరు విడుదల చేయించారు. దీంతో మండల పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాతకోట గ్రామంలో రైతులు సగినేల రమణ, వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ కెసి కెనాల్ కింద సాగు చేసిన పంటలు చేతికొచ్చే ముందర నీరు అందక ఎండిపోతున్నా యని తెలిపారు. ఒక తడి నీరు ఇస్తే కెసి ఆయకట్టు కింద సాగుచేసిన పంటలు చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. రైతులందరూ కలిసి విషయాన్ని ఎమ్మెల్యే ఆర్థర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నీటిపారుల శాఖ మంత్రి, నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులతో చర్చించి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కెసి కెనాల్‌కు సాగు నీరు విడుదల చేయించారన్నారు. రైతులు ఎమ్మెల్యే ఆర్థర్‌కు కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ఏఈ శశికుమారి మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి మూడు పంపుల ద్వారా కెసికి నీళ్లు విడుదల చేశామన్నారు. ఒక్కొక్క పంపు నుంచి 245 క్యూసెక్కుల చొప్పున 3 పంపుల ద్వారా 735 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు.

1వ తేదీ నుండి 11 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ నుండి 11వ తేదీ వరకూ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మ వార్లకు విశేష పూజలు, అర్చనలు, వివిధ వాహన సేవలు నిర్వహించనున్నారు. శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులను అలరించేందుకు దేవస్థానం పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. మార్చి 1న 8 గంటలకు యాగశాల ప్రవేశం చేసి చండీశ్వర కంకణ, కంకణ ధారణ, అఖండ దీపారాధన, వాస్తు పూజలు, వాస్తు హెూమం, రుద్ర కలశ స్థాపన, రుద్ర పారాయణలు, సాయంకాలం అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, రుద్ర హెూమం, బేరి పూజ, బేరీతాడవం సకల దేవతాహన పూర్వక ధ్వజారోహణ కార్యక్రమం, ధ్వజపటాకావిష్కరణ కార్యక్రమాలు



జరగనున్నాయి. అదే రోజు సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరపు నుండి స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాల సమర్పిస్తారు. 2వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి వరకు స్వామి అమ్మవార్లకు విశేషాలు పూజలు, హోమాలు నిర్వహిస్తారు. 3న స్వామి అమ్మవార్లకు విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వారి పట్టు వస్త్రాల సమర్పణ, 4న వరసిద్ధి వినాయక దేవస్థానం కాణిపాకం వారి పట్టు వస్త్రాలు, 5న రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయి. మార్చి 8న మహాశివరాత్రి పర్వదినం రోజున స్వామివారికి లింగోద్భవ కాల మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, స్వామి అమ్మ వార్లకు కళ్యాణోత్సవం, 9వ తేదీ రథోత్సవం, తెప్పోత్సవం వంటి కార్యక్రమాలు జరగనున్నాయి. 10న పూర్ణాహుతి, ధ్వజావరోహణ, 11న అశ్వవాహన సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లను దర్శించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు కోరారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పి

ప్రజాశక్తి - అవుకు

రానున్న సర్వ సాధారణ ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే.రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎటువంటి అల్లర్లు జరిగినా, అలజడులు చెలరేగినా కఠిన చర్యలుఉంటాయనిహెచ్చరించారు. చెర్లోపల్లి గ్రామానికి పక్కనే రిజర్వాయర్ ఉందని, మైనింగ్ ప్రాంతం ఉందని, పంటలను పండించుకునేందుకు పుష్కలంగా నీరు ఉందని, మైనింగ్ సువిశాలంగా ఉండడంతో కష్టపడి పని చేసుకొని జీవించవచ్చున్నారురర. గతంలో ఎంతో మంది జీవితాలను నాశనం చేసుకున్నారని, ప్రస్తుతం అటువంటి వాటికి స్వస్తి చెప్పి పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు అల్లర్లకు దూరంగా ఉండి జీవించాలని సూచించారు. కార్యక్రమంలో డోన్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి అవుకు ఎస్సై కిరణ్ బాబు, సిబ్బంది, గ్రామంలోని మహిళలు, రైతులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న వైసిపి మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర్ రెడ్డి

ప్రతి ఇంటికీ పథకాలు : రామలింగేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని వైసిపి మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెలిమిల్ల గ్రామంలో జగనన్న ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ పవన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామలింగేశ్వర రెడ్డి, నాయకులు, అధికారులు హాజరై ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ప్రతి విద్యార్థికి అమ్మఒడి నుంచి విద్య దీవెన వరకు వారి ఖాతాలోకే ప్రభుత్వం అమౌంట్ జమ చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వారి ఖాతాలోనే జమ చేశామన్నారు. ప్రజల దీవెనలు మళ్ళీ జగనన్నకు ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపిటీసీ సురేష్, సొసైటీ డైరెక్టర్ గోపాల్, వైసీపీ మండల కార్యదర్శి మధుసూదన్ రావు, మండల నాయకులు విజయసింహారెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, నాయకులు లచ్చల గౌడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైసిపికి ఓటు వేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల

సంజామలలో దాదాపు రూ. 9 కోట్లతో అభివృద్ధి జరిగిందని, ఈ విధంగా అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టామని, రాబోవు ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. బుధవారం సంజామలలోని ఎస్సీ కాలనీలో నాలుగు సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మహిళలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి 125 సార్లు బటన్ నొక్కి వారి వారి అకౌంట్లో నేరుగా డబ్బులు వేశారని, ఒకరి పెత్తనం లేకుండా ఆయన చూశారని తెలిపారు. టిడిపి వారు గ్రామాల్లో తిరుగుతూ మోసపూరిత మాటలు చెబుతారని, నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, జెడ్పిటిసి మలికిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, శీలా రెడ్డి, ఆకుమల నాగేశ్వర్రెడ్డి, ముక్కామల వెంకటరామిరెడ్డి, లింగందిన్నె శివరామిరెడ్డి, ఆలవకొండ ఎస్సీ బాబు, తిరుపాల్రెడ్డి, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

నంద్యాలలో తాగునీరు కలుషితం

- పైపు లైన్లు లీకేజీ - అనారోగ్యం బారిన ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఇప్పటికే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నూనెపల్లి వాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో పైపులైన్లు లీకేజీలు కావడంతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. కలుషిత నీటిని తాగుతూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వారం కిందట నడిగడ్డలో పైపు లైన్ లీకేజీ కావడంతో పైపులోకి మురికి నీరు చేరి సరఫరా అయ్యింది. నీరు కలుషితం కావడంతోపాటు పురుగులు వస్తున్నాయని స్థానిక ప్రజలు భయందోళన చెబుతున్నారు. గత ఆదివారం నూనెపల్లి ప్రాంతంలో మున్సిపల్ కొళాయిల ద్వారా వచ్చిన కలుషిత నీటిని తాగడంతో ప్రజలు అతిసారా బారిన పడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అమృత్ పథకాన్ని అమలు చేస్తున్నా ఆ స్కీమ్ పూర్తి స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఒక వైపు పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అదిస్తామన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు మాటలు నీటి బుడగల్లా మిగిలిపోతున్నాయి. ఎక్కువ శాతం పైపులైన్లు మురికి కాలువల అంచునే ఉండటంతో ఏమాత్రం పైపు లీక్ అయినా పైపులోకి మురికి నీరు చేరి కలుషితమయ్యే ప్రమాదం వుంది. ఎప్పుడో 30-40 ఏళ్ల కిందట వేసిన పైపులైన్ ఉండటంతో మట్టిలో ఉన్న పైపులు చాలా వరకు పాడై ఉండొచ్చని పట్టణ వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రూ. 150 కోట్లతో ప్రారంభించిన అమృత్ స్కీమ్ సంబంధించి వెలుగోడు రిజర్వాయర్ నుండి నంద్యాల వరకు పైపులైన్ వచ్చిందే తప్పా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంత వరకు అంతర్గత పైపు లైన్ పనులు పూర్తి కాలేదు. పట్టణంలో అమృత్ స్కీమ్ పనులు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న పైపులైన్ ద్వారానే పట్టణ ప్రజలకు దాహార్తి తీర్చే ప్రయత్నాన్ని మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఉన్న పైపులైన్ కావడంతో పట్టణంలో తరచూగా పైపులు లీక్ అవుతున్నాయి. తద్వారా పైపులోకి మురికి నీరు చేరి కలుషితమవుతోంది. ఆ కలుషిత నీటిని ప్రజలు వంటకు వాడుకోవడం, తాగడం వలన అనారోగ్యం పాలవుతున్నారు. అతిసారా, విరేచనాలకు లోనవుతున్నారు. ప్రతి ఇంటికి కొళాయి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే కొత్త పైపులైన్ సిస్టమ్ను మున్సిపల్ అధికారులు అమలు చేయాలని, పైపులు లీకేజీ లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కలుషిత నీటి నుండి ప్రజలను కాపాడాలి



నంద్యాల పట్టణంలో తాగునీరు కలుషితం కాకుండా చూడాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పైపులైన్ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. లేట్ అయిన పైపులైన్లను తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. నీరు కలుషితం కాకుండా చూడాలి.

పుల్ల నరసింహ, సిపిఎం పట్టణ కార్యదర్శి నంద్యాల.

పాణ్యం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా : సీతక్క



ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం అసెంబ్లీ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు కొమ్ము సీత అలియాస్ సీతక్క తెలిపారు. బుధవారం పాణ్యంలోని ఆమె స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాణ్యం మండల కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా ప్రథమ చికిత్స కేంద్రం నడుపుతున్నానని, ఎంతో మందికి అన్ని వేళలా సేవలు అందిస్తూ వారి యోగ క్షేమాలు తెలుసుకుంటున్నామని చెప్పారు. టూ ప్రజా సమస్యలు తీర్చడానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.5.62 కోట్లు

ప్రజాశక్తి శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం హుండీ కానుకలను బుధవారం కళ్యాణ మంటపంలో లెక్కించారు. భక్తులు 49 రోజులలో హుండీలో చెల్లించుకున్న రాబడి నగదు 5 కోట్ల 62 లక్షల 30 వేల 472 రూపాయలు, బంగారు 398 గ్రాముల 800 మిల్లీ గ్రాములు, వెండి 7 కేజీల 950 గ్రాములు లభించాయి. విదేశీ కరెన్సీలు యూఎస్ఏ డాలర్లు 1989, కెనడా డాలర్లు 305, ఆస్ట్రేలియా డాలర్లు 30, ఇంగ్లాండ్ పౌండ్లు 25, సింగపూర్ డాలర్లు 56, కువైట్ దినార్సు 10, యూఏఈ దిర్హంస 30, ఈరోస్ 60, మలేషియా రింగ్గ్సి 10, కత్తర్ రియాల్సి 15 లభించాయి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణమ్మ ఆధ్వర్యంలో హుండీ కానుకలు లెక్కించారు.

విజయం కోసం కలిసికట్టుగా పని చేద్దాం

- టిడిపి యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

డోన్ నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి కోరారు. బుధవారం బేతంచర్లలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో టిడిపి మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అంతకుముందు బేతంచర్ల పట్టణ కేంద్రంలో పురవీధుల గుండా టిడిపి నంద్యాల ఉపాధ్యక్షులు పోలూరి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కోట్ల రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. టిడిపి అభ్యర్థిగా కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డిని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించారని, ఎన్నికలకు సమయం అతి తక్కువగా ఉండడంతో అందరూ అహర్నిశల శ్రమించి విజయం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ ప్రముఖులు ఎరుకల చెరువు శివ, పోలూరు రాఘవరెడ్డి, లక్క సాగరం లక్ష్మిరెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, భీమారెడ్డి, రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, రూబెన్, సీతారాంపురం వెంకటేశ్వర్లు వెంకటరమణ, వెంకటరాముడు, గోరుమాల కొండ జంగమయ్య, ఆయిల్ షాప్ భూపాల్, గోపాల్ రెడ్డి బలపాలపల్లి అంజి, రంగాపురం నల్లారెడ్డి, మోహన్ గౌడ్, అంబాపురం సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, లక్ష్మన్న, జనసేన మద్దిలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

టైలర్ల ఉపాధికి సహకారమందిస్తాం : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే టైలర్ల ఉపాధికు సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో న్యూ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీమెడ్ దుస్తులు అధికం అయ్యాక టైలర్లకు జీవనోపాధి దెబ్బతిందన్నారు. టైలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను, రాయితీలను సాధించుకోవాలన్నారు. ట్రైలర్లు ఒక సొసైటీగా ఏర్పారుచుకొంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి జీవనోపాధిని మెరుగుపరుస్తామని చెప్పారు. తాను గెలిచాక సొంతంగా ఒక స్కిల్ లేబర్ కింద ఒక సొసైటీ ఏర్పారచడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి, నాయకులు బివి ప్రసాద్ రెడ్డి ,డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు హమ్మద్ హుస్సేన్, నాయకులు సుబ్బారెడ్డి, తిరుపాల్, చక్రి, జాఫర్ హుస్సేన్, భీలాన్న, టైలర్లు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే దినోత్సవ వేడుకలు : బనగానపల్లె పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న దస్తగిరి స్వామి దర్గాలో టైలర్స్ డే వేడుకలను టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రిన్స్ టైలర్ నూర్ భాషా మాట్లాడుతూ రెడిమేడ్ దుస్తులు వచ్చిన తర్వాత టైలర్ల జీవనోపాధికి భారీ నష్టం వాటిలిందని, ప్రభుత్వం టైలర్స్ను ఆదుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేద టైలర్లకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు, షాపులను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం స్థలాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు స్టైలో దస్తగిరి, కార్యదర్శి బాలుడు, సహాయ కార్యదర్శులు శేషు టైలర్ శేషయ్య శివ టైలర్ శెట్టి శివ, ట్రెజరర్ హుస్సేన్ షా, టైలర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి



కేక్ కట్ చేస్తున్న టైలర్లు

పబ్లిక్ పరీక్షలపై భయం వీడాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్ : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలపై భయం వీడాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కె.దినేష్ కుమార్, అధ్యక్షులు ప్రేమ్ కుమార్లు పేర్కొన్నారు. ఆత్మకూర్ పట్టణంలో ఈ నెల 6న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై భయం పోగొట్టడానికి నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షల్లో విజేతలకు బుధవారం బహుతులు ప్రదానం చేశారు. మార్చి 18 నుండి 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాస్తున్న ప్రతి ఎస్ఎఫ్ఐ తరపున ఆల్ ద బెస్ట్ తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగేష్, సాయి, గంగాధర్, దిలీప్, వెంకటేష్, రవి, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన పారువేట ఉత్సవాలు

- ముగింపు రోజు పాల్గొన్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - రుద్రవరం

అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలు చివరి రోజు బుధవారం ఘనంగా ముగిశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ రాష్ట్ర దేవదాయ కమిషనర్ అనిల్ కుమార్, అలంపూర్ జోగులాంబ దేవాలయం కార్యనిర్వహణ అధికారి పురందర కుమార్, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిలు పారువేట ఉత్సవంలో పాల్గొని పల్లకిలో కొలువుదీరిన జ్వాల నరసింహ ప్రహ్లాద వరద స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు రమేష్, అర్చకులు మధు, సతీష్, సేతురామన్, ముందుగా తెలంగాణ ప్రభుత్వం తరపున పంపిన పట్టు వస్త్రాలను ఉత్సవమూర్తులకు సమర్పించారు. అలాగే కంచి కామకోటి పీఠాధిపతి శంకర్ విజయేంద్ర సరస్వతికి అహోబిలం దేవస్థానం తరపున శాలువా కప్పి సన్మానించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం తరపున వచ్చిన అధికారులను ఘనంగా సన్మానించి లక్ష్మీ నరసింహ స్వామి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, అహోబిల దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న కమిషనర్ అనిల్ కుమార్

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ఆళ్లగడ్డ : సైన్స్ ప్రాజెక్ట్ వర్క్ను పరిశీలిస్తున్న డీఈవో

ప్రజాశక్తి - విలేకరులు


ఆళ్లగడ్డ : పట్టణంలోని వైపిపియం ప్రభుత్వ హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రాజెక్ట రూపకల్పనలో భాగంగా పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు చంద్రయాన్-3 ప్రాజెక్ట్ ప్రదర్శన చేశారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి చంద్రయాన్-3 సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి విద్యార్థులు చెప్పిన విషయాలు విని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల విద్యాధికారి శోభా వివేకవతి పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని జి.పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో హెడ్మాస్టర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సివి రామన్ జీవిత చరిత్ర, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు చేసిన పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. సివి రామన్ గురించి అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థినీ, విద్యార్థులు చక్కగా సమాధానం ఇవ్వడంతో వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **అవుకు :** అవుకు పట్టణంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో సైన్స్ డే విజయవంతమైనదని ప్రిన్సిపాల్ హేమీమా అన్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించారు. వైస్ ప్రిన్సిపల్ మునీంద్ర, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు హుసేని, భాగ్యశ్రీ, కైరునిసా బేగం, సౌజన్య, శశి భాయ్, విజయలక్ష్మి, షబానా, విద్యార్థులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** సమాజంలో నాటి నుండి నేటి వరకు సైన్సు ఈ విశ్వంలోని గతిని మార్పు తీసుకువచ్చిందని ఎంఇఓ గట్టు సోమశేఖర్ అన్నారు. మండలంలోని గోరుమానుకొండ మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ మరియదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మధ్యాహ్నం భోజనం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **డోన్ :** విజ్ఞాన శాస్త్రం లేనిదే మానవ మనుగడ లేదని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డోన్ ఎంఇఓ-2 రాజేశ్వరి హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కేక్ కట్ చేశారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను వారు తిలకించారు. అనంతరం ఎంఇఓ-2 రాజేశ్వరిని, సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రవిశేఖర్, వెంకట రమణ, వెంకట లక్ష్మీ, సుబ్బారాయుడు, రఘునాథ్, ఎస్తేరమ్మ, రమేష్, శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు, లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, విజయకుమార్, సుభాన్, జయసుబ్బా రాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, లీలావతమ్మ, సంజీవరెడ్డి, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థులు సైన్స్ చార్ట్స్, మోడల్స్ ప్రదర్శించారు. ప్రముఖ సైకాలజిస్ట్ విజయలక్ష్మి మానవాళికి సైన్సు ఎలా ఉపయోగపడుతుందనే అంశంపై అవగాహన కల్పించారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని శ్లోక (సిబిఎస్ఇ) పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి , డైరెక్టర్స్ కవిత, శ్రీదేవి రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రిలోని కస్తూరిబా గురుకుల విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా దీక్ష కోఆర్డినేటర్ నాగేంద్ర కుమార్, స్పెషల్ ఆఫీసర్ సునీతల ఆధ్వర్యంలో సివి రామన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వ్యాసరచన, వకత్వ పోటీలతోపాటు చిత్రలేఖనం సైన్సు మోడల్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అనురాధ మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జీవయ్య, ఉపాధ్యాయులు మైకేల్, విజయరాజు, హుస్సేన్ బి, నాగలక్ష్మి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు. **గడివేముల :** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. సైన్స్ ఉపాధ్యాయులందరూ రకరకాల ప్రాజెక్టులను సేకరించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు చెప్పిన ప్రాజెక్టులను విద్యార్థులు అహర్నిశలు కష్టపడి చక్కగా తయారు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ యం.రామేశ్వర రావు, ఏవో యం.బి.యన్. రాఘవేంద్ర రావు ప్రాజెక్ట్ ప్రదర్శనలను చూసి విద్యార్థులను అభినందించారు. యం.కృష్ణకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలో వివిధ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాలలో విద్యార్థినిలు 150 వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రదర్శించారు పాఠశాల హెచ్ఎం బాలగంగాధర్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పెండేకంటి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సెక్రటరీ, చైర్మన్ పెండేకంటి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశీయ సాంకేతికత అంశంపై వేడుకలు నిర్వహించారు. పెండేకంటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, ప్రిన్సిపల్ గణేష్, సురేంద్రన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** పట్టణంలోని స్థానిక శివ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు రాజు, రాజేష్ బాబు, రాజేష్, పద్మావతి, సంధ్య, పార్వతి, మమత, అనిత, రేణుక, పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.




డోన్ : విద్యార్థులు తయారుచేసిన వాటిని పరిశీలిస్తున్న హెచ్ఎం ఎం.వెంకటసుబ్బారెడ్డి



నందికొట్కూరు శ్లోక పాఠశాలలో నివాళ్లర్పిస్తున్న దృశ్యం



గడివేముల : శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో పరిశీలిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు



ఆత్మకూరు : జి.పుల్లారెడ్డి పాఠశాలలో...

NOTICE UNDER ORDER 21 RULE 66 CPC
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE NANDIKOTKUR
EP No. 7 of 2016 in O.S Ne 10 of 2015

Mallu Nageswara Reddy (died by his Las)
1. Malla Venkateswara Reddy
2 Malli Siva Nagi Reddy
3. Mallu Mohana Reddy. ...Petitioners

Venus

Mekala Chennaiah died by his Lan
1. Mekala Jemeramuna w/o lase Mekala Chennaiah. aged 55, house wife.
2. Mekala Shonthaiuh vo late Mekala Chennaiah, aged 50, business
3. Mekala Manohar sio izte Mekala Chenmsish, aged 30, business.
4. Mekala Shanthamma do late Mekala Chennaialt. agod d 27, house wife,
5. Mekala Sumithra d'o late Mekala Chennaiah, aged 25, house wife.
(All are no SRBC Colony, Pulimaddi Road, Nandyala town and Mandal, Nandyal District.) ...Respondents

Whentas in the above execution petition, the decree holders, have applied for the sale of EP Schedale property, you are hereby informed that the above case is posted on 4-3-2024 at 10-30 AM for your appearance through your Counsel or personal, otherwise the above case will be decided in your absence

(By order of the Court)

Address for service
B. RANGA SWAMY
Advocate for Petitioners
Nandikotkur-518401.
Cell: 8500979111

మహారాజశ్రీ నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి నెంబర్ 21 /2022

కె.రాజేంద్రప్రసాద్. ...పిటిషనర్

ఎదురి

కె.శారద. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్ కు నోటీసు

పై కోర్టు వారి ఎదుట పిటిషనర్ తనను దివాలా దారునిగా ప్రకటించమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసినాడు సదరు పిటిషను నోటీసులు తీసుకొనకుండా రెస్పాండెంట్ తప్పించుకొనుచున్నందున ఇందుమూల ముగా రెస్పాండెంట్ కు తెలియజేయడం ఏమనగా 14/01/2024వ తేదీన నీవు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా కానీ హాజరై నీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పై నెంబరు పిటిషను నీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా : 14/03/2024

రెస్పాండెంట్ చిరునామా

కె. శారద తండ్రి ఎం.వి.సుబ్బయ్య
ఇంటి నెంబర్ 15/9సి4, సాయిబాబాపేట,
నందికొట్కూరు పట్టణం, నంద్యాల జిల్లా.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

జె. వెంకట రాముడు,
పిటిషనరు పరం వకీలు,
నందికొట్కూరు టౌన్,
సెల్ నెంబర్: 99415237

మహారాజశ్రీ నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెంబర్ 15/2023

పి.సుధాకర్ రెడ్డి. ...వాది

ఎదురి

నారాయణరెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

వాదితన ప్రామిసరీ నోటు బాకీ రాబటు కొని నిమిత్తము ప్రతివాది పైన కోర్టులో పై నెంబర్ దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావానందు కోర్టు వారు ప్రతివాదికి పంపిన దావా సమన్లు తీసుకోకుండా తప్పించుకొనుచున్నందున ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా 12/03/2024వ తేదీన నీవు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ వకీలు ద్వారా గాని హాజరై పై దావా లో నీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా తేదీ 12/03/2024

ప్రతివాది చిరునామా

టి.నారాయణరెడ్డి తండ్రి ఈ నాగిరెడ్డి
ఇంటి నెంబర్ 16-461 ఏ సుబ్బారావుపేట
నందికొట్కూరు పట్టణం,
నంద్యాల జిల్లా.

(కోర్టువారి ఉత్తర్వులు మేరకు)

జె. వెంకట రాముడు,
వాదిపురం వకీలు,
నందికొట్కూరు టౌను,
సెల్ నెంబర్: 99415237

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A.No. 89/2024 IN M.V.O.P. NO. 06/2023

Between:-
B. T. Mallikarjuna Minor,
R/ by his father B.T. Anjaneyulu as his natural Guardian ...Petitioner
VS
T. Dasarath and another ...Respondents

NOTICE TO THE RESPONDENT NO.1.

To
RESPONDENT NO.1:-
T. Dasarath S/O T. Sankaralah, Hindu, Aged about 24 Years, Driver cum Owner of TATA Zest Car bearing NO. AP 04 BG 4842, H.NO. 5-121, Middle Street, Peapully Village and Mandal, Nandyal Dist.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (A) of Motor Vehicles Act for claiming compensation against you and respondent No.2 for the injuries sustained by the minor petitioner. Hence you are hereby required to appear before this court on 08.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmaiah,
B. Com. B.L., Advocate,
Yemmiganur, Kurnool Dist,

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.490/2021 In O.S. No.237/2014

1) పగడాల నరసింహులు,
S/o. నరసింహులు,
వయస్సు 25 సం॥ హిందూ, వ్యవసాయం,
పెద్దకంబలూరు గ్రామం,
రుద్రవరం మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). వగైరాలు
... పిటిషనర్స్/వాదులు

V/S

1) కాత వరాలు,
W/o. వెంకటేశ్వర్లు,
D/o. లేట్ శేఖర్,
వయస్సు 22 సం॥ హిందూ,
భిజనవేముల గ్రామం,
కోయిలకుంట్ల మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). ...7వ రెస్పాండెంట్

7 వ రెస్పాండెంట్ కు సెక్షన్ 5 నోటీసులు

పిటిషనర్స్/ వాదులు, రెస్పాండెంట్ అయిన నీపై గోనిసాని లింగమ్మ చనిపోయినందున వారికి మీరే వారసులు అని పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున సదరు పిటిషన్ లో మీ యొక్క హాజరు నిమిత్తం 04-03-2024 వ తేదీన పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల నీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించేదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 04-03-2024

B. **నీలకంఠేశ్వరం,**
K. **వెంకటేశ్వర్లు,**
పిటీషనర్స్ తరపు అడ్వకేట్స్, ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.491/2021 In O.S. No.237/2014

1) పగడాల నరసింహులు,
S/o. నరసింహులు,
వయస్సు 25 సం॥ హిందూ, వ్యవసాయం,
పెద్దకంబలూరు గ్రామం,
రుద్రవరం మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). వగైరాలు
...పిటిషనర్స్/వాదులు

V/S

1) కాత వరాలు,
W/o. వెంకటేశ్వర్లు,
D/o. లేట్ శేఖర్,
వయస్సు 22 సం॥ హిందూ,
భిజనవేముల గ్రామం,
కోయిలకుంట్ల మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). ...7వ రెస్పాండెంట్

7 వ రెస్పాండెంట్ కు ఆర్డర్ 22 రూల్ 9 నోటీసులు

పిటిషనర్స్/ వాదులు, రెస్పాండెంట్ అయిన నీపై గోనిసాని లింగమ్మ చనిపోయినందున వారికి మీరే వారసులు అని పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున సదరు పిటిషన్ లో మీ యొక్క హాజరు నిమిత్తం 04-03-2024 వ తేదీన పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల నీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించేదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 04-03-2024

B. **నీలకంఠేశ్వరం,**
K. **వెంకటేశ్వర్లు,**
పిటీషనర్స్ తరపు అడ్వకేట్స్
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.492/2021 In O.S. No.237/2014

1) పగడాల నరసింహులు,
S/o. నరసింహులు,
వయస్సు 25 సం॥ హిందూ, వ్యవసాయం,
పెద్దకంబలూరు గ్రామం,
రుద్రవరం మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). వగైరాలు
...పిటిషనర్స్/వాదులు

V/S

1) కాత వరాలు,
W/o. వెంకటేశ్వర్లు,
D/o. లేట్ శేఖర్,
వయస్సు 22 సం॥ హిందూ,
భిజనవేముల గ్రామం,
కోయిలకుంట్ల మండలం,
నంద్యాల జిల్లా (కర్నూలు జిల్లా). ... 7వ రెస్పాండెంట్

7 వ రెస్పాండెంట్ కు ఆర్డర్ 22 రూల్ 4 నోటీసులు

పిటిషనర్స్/వాదులు, రెస్పాండెంట్ అయిన నీపై గోనిసాని లింగమ్మ చనిపోయినందున వారికి మీరే వారసులు అని పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున సదరు పిటిషన్ లో మీ యొక్క హాజరు నిమిత్తం 04-03-2024 వ తేదీన పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల నీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించేదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 04-03-2024

B. **నీలకంఠేశ్వరం,**
K. **వెంకటేశ్వర్లు,**
పిటీషనర్స్ తరపు అడ్వకేట్స్
ఆళ్లగడ్డ.